**05–05–2020**

**అమరావతి**

# జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో సీఎం శ్రీ వైయస్ జగన్ సమీక్ష

- **అమరావతి:** జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో సీఎం శ్రీ వైయస్ జగన్ సమీక్ష
- ఖరీఫ్ సీజన్‌లో వ్యవసాయం, తాగు నీరు, నాడు – నేడు కింద కార్యక్రమాలు, హౌసింగ్, పేదలకు ఇళ్ళ స్థలాల పట్టాలు, ఉపాధి హామీ కార్యక్రమాలు, కోవిడ్–19 నివారణా చర్యలపై సీఎం సమీక్ష.
- మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆదిమూలపు సురేష్, రాజ్యసభ్య సభ్యుడు వీపీఆర్, సీఎస్ నీలం సాహ్ని, డీజీపీ గౌతం సవాంగ్ హాజరు

## కోవిడ్–19 పరీక్షలు:

- కోవిడ్–19 టెస్టుల పరంగా చూస్తే మనం దేశంలోనే నెంబర్ వన్: సీఎం
- ప్రతి పది లక్షల జనాభాకు 2500కి పైగా టెస్టులు మనం చేస్తున్నాం. ఇది ఒక రికార్డు:
- 35–36 రోజుల కింద మనకు స్విమ్స్ తప్ప మరో చోట టెస్టింగ్ ఫెసిలిటీ లేదు.
- అది కూడా 2 రోజుల తర్వాత ఫలితాలు వచ్చేవి.
- కానీ ఇవాళ 11 జిల్లాల్లో 12 టెస్టింగ్ ల్యాబ్స్ ఉన్నాయి.
- ట్రూనాట్ కిట్లు కూడా అన్ని ఆస్పత్రుల్లో ఉన్నాయి:
- అందరూ కలిసి ఈ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేసుకున్నాం:
- గ్రామ వాలంటీర్లు, ఆశా వర్కర్ల రూపంలో మనకు బలమైన నెట్‌వర్క్‌ఉంది:

- కోవిడ్‌ను ఎదుర్కొనే విషయంలో మనం ఇతర రాష్ట్రాలకన్నా భిన్నంగా పని చేయగలిగాం:
- కలెక్టర్లు, ఎస్పీలు చక్కటి పనితీరును చూపారు:

## కోవిడ్–19. వాస్తవ పరిస్థితి:

- ఎంత చేయాలనుకున్నా.. కోవిడ్ అనేది ఎక్కడో చోట కనిపిస్తుంది:
- కోవిడ్‌తో కలిసి జీవించాలన్నది వాస్తవమైన విషయం:
- దేశంలోనో, రాష్ట్రంలోనో ఎక్కడో ఒక చోట ఇది కనిపిస్తుంది:
- దగ్గడమో, తుమ్మడమో చేస్తే.. అది పక్కవాళ్లకు వ్యాపిస్తుంది:
- కోవిడ్ అన్నది జీవితంలో భాగం అవుతుంది:
- కరోనా వైరస్ కారణంగా మరణాల రేటు కేవలం 2 శాతం లోపే ఉంది:
- వయస్సు ఎక్కువగా ఉన్న వారు, ఇతర దీర్ఘకాలిక వ్యాధులు ఉన్న వారి పైనే ఈ వైరస్ ప్రభావం చూపుతుంది:
- మన ఇంట్లో ఉన్న మన పెద్దవారిని రక్షించుకోవాల్సిన అవసరం ఉంది:
- కోవిడ్‌తో కలిసి జీవించాల్సి ఉంటుంది:
- అందుకే కొన్ని జాగ్రత్తలు తీసుకుని అడుగులు ముందుకు వేయాల్సిన పరిస్థితి ఉంటుంది:
- ప్రతి గ్రామంలో 10 క్వారంటైన్ బెడ్లు:
- ఇతర రాష్ట్రాల్లో ఉన్న వలస కార్మికులు తిరిగి వస్తున్నారు :
- ఇక్కడ నుంచి కూడా కొంత మంది వెళ్లడం ప్రారంభం అయ్యింది:
- లక్షకు పైగా రాష్ట్రానికి వలస కూలీలు వస్తారని అంచనా:
- వారు కాకుండా మిగిలిన వారు మరో లక్ష మంది ఉంటారని అంచనా:

- వివిధ దేశాల నుంచి కూడా మన రాష్ట్రానికి చెందిన వారు రానున్నారు.
- వీటన్నింటినీ మనం డీల్ చేయాల్సి ఉంటుంది:
- అందుకనే స్థిరంగా మనం జాగ్రత్తలు పాటించాల్సి ఉంటుంది:
- ప్రతి గ్రామంలో క్వారంటైన్ సదుపాయం:
- ప్రతి గ్రామంలో 10 మందికైనా సరి పడే విధంగా క్వారంటైన్ సదుపాయాన్ని కల్పించాల్సి ఉంటుంది:
- క్వారంటైన్‌లో మంచి బెడ్లు, బెడ్‌షీట్లు, దిండ్లు, టాయిలెట్లు, మంచి భోజనం కూడా పెట్టాలి:
- క్వారంటైన్ వద్ద పారిశుద్ధ్యం కూడా ఉండాలి:
- శానిటేషన్ వర్కర్లను కూడా పెట్టాలి:
- ప్రతి గ్రామంలోనూ ఈ సదుపాయాలు ఉండాలి:
- దాదాపు 11వేలకుపైగా ఉన్న గ్రామ సచివాలయాల్లో కనీసంగా లక్ష మందికి క్వారంటైన్ సదుపాయాలను ఏర్పాటు చేయాల్సి ఉంటుంది:
- ప్రస్తుతం నియోజకవర్గ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకూ క్వారంటైన్ సదుపాయాలు ఉన్నాయి:
- 25 వేల సింగిల్ రూమ్స్, 7500 డబుల్‌రూమ్స్ ఉన్నాయి:
- వాటిలో 40 వేల మంది వరకూ ఉండొచ్చు:
- ఇవి కాకుండా డార్మిటరీస్ కూడా ఉన్నాయి:
- ఇక్కడ కూడా సదుపాయాలు బాగున్నాయా? లేదా? అన్న విషయాన్ని మీరు ఎప్పటికప్పుడు సమీక్ష, పర్యవేక్షణ చేయాలి:
- టాయిలెట్లు ఉన్నాయా? లేదా? అన్నది చూడాలి.

- ఈ ప్రక్రియ అంతా మన జీవితంలో కొన్ని నెలల పాటు కొనసాగుతుంది:
- నిరంతరంగా ఈ ప్రక్రియ జరుగుతుంది:
- అందుకనే జాగ్రత్తలు తీసుకోవాలి:
- సదుపాయాలు బాగుంటేనే.. ప్రజలు అక్కడకు వెళ్లగలుగుతారు:
- అందుకనే సదుపాయాలు బాగుండేలా చూడాల్సిన  బాధ్యత కలెక్టర్లపైనే ఉంటుంది:
- సదుపాయాలు లేకపోతే కలెక్టర్ మీద మచ్చ పడుతుంది:
- సిబ్బందిని పెట్టుకుని క్వారంటైన్ సదుపాయాలపై దృష్టి పెట్టండి:
- ప్రతి రోజూ సమీక్ష చేయండి:

**టెలి మెడిసిన్:**

- టెలి మెడిసిన్ కోసం ఒక నంబర్ కేటాయించాం:
- అలాగే ప్రతి గ్రామ సచివాలయంలో అందరూ గుర్తు పెట్టుకోవాల్సిన ముఖ్యమైన నెంబర్లు.. టెలి మెడిసిన్, దిశ, అవినీతి నిర్మూలన, వ్యవసాయానికి సంబంధించిన ముఖ్యమైన నెంబర్లు ఉండాలి.
- టెలి మెడిసిన్‌కు పాజిటివ్ రెస్పాన్స్ వస్తుందని అధికారులు చెప్తున్నారు:
- కాల్ చేసిన వారికి ప్రిస్క్రిప్షన్ ఇచ్చిన తర్వాత ఆ వివరాలు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారితోపాటు, కలెక్టర్‌కూ వస్తాయి:
- ఇక్కడ కలెక్టర్లు కీలక పాత్ర పోషించాలి:
- పీహెచ్‌సీ పరిధిలోకి ఒక ద్విచక్ర వాహనాన్ని, థర్మల్ బాక్సును అందుబాటులోకి తీసుకురావాలి:

- 24 గంటల్లోగా ప్రిస్క్రిప్షన్ ప్రకారం మందులు వెళ్లాలి:
- త్వరలో విజేల్ క్లినిక్‌లు కూడా ప్రారంభం అవుతాయి.
- అప్పుడు టెలీ మెడిసిన్ మరింత బలోపేతం అవుతుంది:
- ఈ వ్యవస్థను కలెక్టర్లు తమదిగా భావించి బాగా పని చేయించాలి:

**కుటుంబ సర్వే. పరీక్షలు:**

- అలాగే రాష్ట్రంలోని అన్ని కుటుంబాలపై సమగ్రంగా సర్వే చేశారు:
- అ కుటుంబాలలో అవసరమైన వారికి పరీక్షలు నిర్వహించారు:
- ఇంకా 5,281 మందికి పరీక్షలు చేయాల్సి ఉంది:
- వీలైనంత త్వరగా వీరికి పరీక్షలు పూర్తి చేయాలి:

**కంటైన్‌మెంట్ క్లస్టర్లు:**

- కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం.. నిర్దేశించుకున్న కంటైన్‌మెంట్ క్లస్టర్లపై దృష్టి పెట్టాలి:
- కంటైన్‌మెంట్ క్లస్టర్, దాని చుట్టూ ఉన్న బఫర్ జోన్‌పై పూర్తి దృష్టి పెట్టాలి:
- కరోనా పాజిటివ్ కేసులన్నీ కూడా క్లస్టర్ జోన్ల నుంచే ఎక్కువగా వస్తున్నాయి:
- కంటైన్‌మెంట్ క్లస్టర్ల వెలుపల కూడా భౌతిక దూరం పాటించేలా చర్యలు తీసుకోవాలి: సీఎస్

**మద్యం విక్రయాలు:**

- లిక్కర్‌కు సంబంధించి దేశవ్యాప్తంగా, రాష్ట్రవ్యాప్తంగా ఏం జరుగుతోంది అన్న విషయాన్ని టీవీ ఛానళ్లు, పేపర్లు చూపిస్తున్నాయి:
- మద్యపానాన్ని నిరుత్సాహపరచడానికి ధరలు 75 శాతం పెంచాలి:
- మనం 25 శాతం «ధరలు పెంచి మద్యం వినియోగం తగ్గించాలనుకుంటే.. ఢిల్లీలో ఏకంగా 70 శాతం పెంచారు:
- అందుకే 75 శాతం పెంచి.. గట్టి చర్య తీసుకున్నాం:
- దుకాణాల సంఖ్య కూడా 13 శాతం తగ్గించాలని నిర్ణయం
- దీనివల్ల మనం అధికారంలోకి వచ్చిన 15 నెలల్లోపు 33 శాతం దుకాణాలు తగ్గించినట్టు అవుతుంది:
- ఇప్పటికే 20 శాతం దుకాణాలు తగ్గించాం:
- కాబట్టి మొత్తం 15 నెలల కాల వ్యవధిలో మద్యం దుకాణాలు 33 శాతం తగ్గించినట్టు అవుతుంది:
- ప్రతి షాపు వద్దా ఇంతకు ముందు ప్రైవేటు రూమ్స్ (పర్మిట్ రూమ్స్) పెట్టారు:
- మనం వాటిని రద్దు చేశాం:
- మనం అధికారంలోకి వచ్చిన తర్వాత 43 వేల బెల్టుషాపులను కూడా రద్దు చేశాం:
- గ్రామాల్లో బెల్టుషాపులు పర్మినంట్‌గా లేకుండా ఉండాలంటే.. అది లాభాపేక్ష లేనప్పుడే జరుగుతుంది:
- అందుకనే ప్రైవేటు వారికి కాకుండా ప్రభుత్వమే మద్యం దుకాణాలను నిర్వహిస్తుంది:

- లేకపోతే సేల్స్‌ను ప్రోత్సహించడం కోసం ప్రైవేటు వాళ్లు బెల్టుషాపులను ప్రోత్సహిస్తారు:
- అంతే కాకుండా మద్యం విక్రయించే వేళలను ఉదయం 11 గంటల నుంచి రాత్రి 8 గంట వరకూ పరిమితం చేశాం:
- అందులో భాగంగానే ఈ 75 శాతం ధరల పెంపు నిర్ణయం కూడా తీసుకున్నాం:
- రేట్లు షాక్ కొట్టించే రేట్లు ఉండాలని నిశ్చయించుకున్నాం:
- రానున్న రోజుల్లో మద్యం అమ్మకాలు తగ్గించుకుంటూ పోతాం.

**కలెక్టర్లు. ఎస్పీలకు బాధ్యత:**

- దీని వల్ల పక్క రాష్ట్రాల నుంచి మద్యం అక్రమ రవాణా, అలాగే రాష్ట్రంలో అక్రమ మద్యం తయారీని కూడా అడ్డుకోవాల్సి ఉంటుంది:
- ఈ రెండింటి బాధ్యత ఎస్పీల మీద ఉంటుంది:
- దీని కోసం ప్రత్యేక పోలీసు అధికారిని పెట్టాం:
- లిక్కర్, ఇసుక మీద కలెక్టర్లు, ఎస్పీలు గట్టి ధ్యాస పెట్టాలి:
- కేవలం ఎక్సైజ్ స్టాఫ్ మాత్రమే ఏమీ చేయలేదు. వారి సంఖ్య చాలా తక్కువ.
- పోలీసులు దీంట్లో భాగస్వామ్యం కావాలి:
- అక్రమ మద్యం రవాణా, మద్యం తయారీ, ఇసుక అక్రమాలు ఎట్టి పరిస్థితులలోనూ ఉండకూడదు:
- ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్ష అనేది ఉండకూడదని కలెక్టర్లుకు, ఎస్పీలకు గట్టిగా చెప్తున్నా:
- ఇసుక మాఫియా ఎట్టి పరిస్థితుల్లోనూ ఉండకూడదు:
- ఈ అంశాలను దగ్గరుండి నేనే స్వయంగా పర్యవేక్షిస్తాను:

- మీమీద పూర్తి విశ్వాసం ఉంది, వీటికి ఎట్టి పరిస్థితుల్లోనూ ఆస్కారం ఇవ్వడకూడదు:

## రైతు భరోసా కేంద్రాలు:

- మే 30 నుంచి రైతు భరోసా కేంద్రాలు (ఆర్బీకేలు) ప్రారంభం అవుతాయి:
- ఈలోగా మండల, జిల్లా స్థాయి వ్యవసాయ అడ్వైజరీ బోర్డులు ఉండాలి:
- ఈ అడ్వైజరీ బోర్డులు సలహాలు, సూచనలు చేస్తాయి:
- ఏ పంట వేయాలి? ఏ పంట వేస్తే మంచి రేటు వస్తుంది? ఏ పంట వేస్తే రైతుకు సహాయపడుతుంది? అన్న విషయాలపై ఈ అడ్వైజరీ బోర్డులు సలహాలు ఇస్తాయి:
- ఈ సూచనల మీద రైతులకు అవగాహన కలిగించేలా, అమలయ్యేలా ఆర్బీకేలు చర్యలు చేపడతాయి:
- కలెక్టర్లు ప్రతి రోజూ కనీసం 45 నిమిషాల పాటు వ్యవసాయం మీద సమీక్ష చేయాలి:
- మనిషికి గుండె ఎలానో.. వ్యవసాయ రంగానికి ఆర్బీకేలు కూడా అలానే పని చేయాలి:
- మరో రెండు మూడు రోజుల్లో మార్కెట్ ఇంటెలిజెన్స్ రిపోర్టులు వస్తాయి:
- గ్రామ సచివాలయాల్లో ఉండే అగ్రికల్చర్ అసిస్టెంట్ ఇచ్చే సమాచారం.. కలెక్టర్లకూ ఇంటెలిజెన్స్ రిపోర్టులు మాదిరిగా వస్తాయి:
- ప్రతి రోజే వాళ్లు రిపోర్టులు అప్‌లోడ్ చేయాలి:
- ఆరోజూ ఏమీ లేకపోయినా.. అప్పుడు ఉన్న యధాతథ పరిస్థిని అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది:
- కనీస గిట్టుబాటు ధర కన్నా.. తక్కువ రేట్లు వస్తున్నాయంటే.. గ్రామస్థాయిలోకి వెళ్లి.. మార్కెట్‌లో జోక్యం చేసుకోవాలి:

- రాబోయే రోజుల్లో ఆర్బీకేలు.. విత్తనాల పంపిణీ, ఎరువులు, పురుగు మందుల సరఫరా.. తదితర బాధ్యతలు కూడా తీసుకుంటాయి.
- ఆర్బీకేలను ముందుండి నడిపించాల్సిన బాధ్యత కలెక్టర్లకు ఉంది:
- జూన్ 1 నుంచి ఆర్బీకేలు వస్తాయి.
- మరో ఏడాది లోగా జనతా బజార్‌లు వస్తాయి:
- మూడింట ఒక వంతు పంటను ప్రభుత్వమే మార్కెట జోక్యం కింద కొనుగోలు చేస్తుంది:
- ఆర్బీకేలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కలెక్టర్లు కల్పించాలి:
- ఖరీఫ్‌లో విత్తనాలకు సమస్యలు లేకుండా చూడాలి:

## భరోసా పథకాలు:

- మత్స్యకార భరోసా మే 6న
- రైతు భరోసా మే 15న
- అలాగే ఎంఎస్‌ఎంఈలకు గత ప్రభుత్వం పెట్టిన బకాయిలను 2 నెలల్లో ఇస్తామని చెప్పాం:
- మే 22న మొదటి విడత పారిశ్రామిక ప్రోత్సాహకాలు ఇవ్వడానికి సిద్ధమవుతున్నాం:
- వీటిపై కలెక్టర్లు కూడా దృష్టి పెట్టాలి:

## పారదర్శక ప్రక్రియ:

- మత్స్యకార భరోసా, రైతు భరోసా లబ్ధిదారుల జాబితాలను గ్రామ సచివాలయాల్లో ప్రదర్శించారని అనుకుంటున్నాను:
- దీనికి సంబంధించి ప్రతి గ్రామ సచివాలయం నుంచి సమాచారం తీసుకోండి:

- లబ్ధిదారుల జాబితాతో పాటు అర్హతల వివరాలు, ఎవరి పేరైనా అందులో లేకపోతే.. ఎన్‌రోల్‌మెంట్ ఎలా చేయించుకోవాలన్న దానిపై సమాచారం కూడా పెట్టాం:
- రేపు ఎవ్వరూ కూడా నా పేరు లేదు? నాకు ఎలా అప్లై చేయాలో తెలియడం లేదు? అన్న మాట రాకూడదు :
- పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నాం:
- మన పథకాల అమలులో వివక్ష, అవినీతికి తావు లేదు:
- మనకు ఓటు వేయని వారికీ అన్నీ ఇస్తున్నాం:

## రైతు భరోసా:

- 46,69,000 లబ్ధిదారులకు గత ఏడాది మొత్తం రూ.6,534 కోట్లు .. ఒక్కో రైతు కుటుంబానికి రూ.13,500 చొప్పున ఇచ్చాం:
- ఇప్పటికే రూ.2వేల చొప్పున ఈ పథకంలో ఇవ్వగా, మే 15న రూ.5,500 బ్యాంకులు తమ అప్పు కింద జమ చేసుకోలేని విధంగా అన్ ఇన్‌కంబర్డ్ ఖాతాల్లో వేస్తున్నాం:
- రెండో విడత రూ.4 వేలు అక్టోబరులోనూ, మూడో విడత వచ్చే జనవరిలో సంక్రాంతి పండగ సందర్భంగా రూ.2 వేల చొప్పున ఇస్తున్నాం:

## క్రెడిట్, డెబిట్ కార్డులు:

- వచ్చే అక్టోబరు నాటికి రైతులకు డెబిట్ కార్డులు ఇవ్వాలని ప్రయత్నాలు చేస్తున్నాం:
- రైతులు డబ్బైనా తీసుకోవచ్చు... లేదా ఆ కార్డు ద్వారా విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు కొనుక్కోవచ్చు:
- దీంతోపాటు రైతుకుల క్రెడిట్ కార్డులు కూడా ఇవ్వాలని ప్రయత్నిస్తున్నాం:

- రైతు పంట వేసిన తర్వాత పంట రుణం రాలేదు అన్న మాట వినకూడదని ప్రభుత్వం ఈ ప్రయత్నాలు చేస్తోంది:
- ప్రతి రైతు భరోసా కేంద్రంలో ఉన్న అగ్రికల్చర్ అసిస్టెంట్ ఇ– క్రాపింగ్ చేస్తారు:
- ఇ– క్రాపింగ్ ఆధారంగా రైతులకు బ్యాంకులు కచ్చితంగా రుణాలు ఇవ్వాలి:
- ఆ రుణం మీద వైయస్సార్ సున్నా వడ్డీ పథకం కింద జీరో వడ్డీ వర్తిస్తుంది:
- పంట రుణాలు రావడమే కాదు, ఆ రుణాలకు సున్నా వడ్డీ కూడా వర్తింప చేయడం ఈ క్రెడిట్ కార్డుల ఉద్దేశం:
- గత ప్రభుత్వం హయాంలో సున్నా వడ్డీ పథకం లేదు :
- మళ్లీ మనం దీన్ని అమల్లోకి తీసుకు వస్తున్నాం:
- తపాను గండం తప్పింది:
- తుపాను అన్న పరిస్థితులు లేకపోవచ్చని ఐఎండీ చెప్తోంది
- ఇది మంచి విషయం
- కాకపోతే అకాల వర్షాలు ఉండొచ్చని సమాచారం
- ఈ నేపథ్యలో రైతులు నష్టపోకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి
- కలెక్టర్లు దీనిపై దృష్టి పెట్టాలి.

**రెవెన్యూ వ్యవస్థలో మార్పు:**

- ప్రతి జిల్లాకూ ముగ్గురు జేసీలను పెడుతూ ఉత్తర్వులు ఇవ్వబోతున్నాం: సీఎం
- ఎవరెవరు ఏం చేయాలన్న దానిపై విధివిధానాలు కూడా పొందుపరుస్తున్నాం: సీఎం
- ఒక జేసీకి పూర్తిగా వ్యవసాయం బాధ్యతలు

- ప్రభుత్వం ప్రాధాన్యతగా చేస్తున్న నాడు – నేడు, ఆస్పత్రుల అభివృద్ధి, స్కూళ్ల అభివృద్ధి.. తదితర పనులు చురుగ్గా సాగేలా వీరికి బాధ్యతలు అప్పగిస్తాం:

**గ్రామ సచివాలయాలు:**

- గ్రామ సచివాలయాల్లో నిర్దేశించిన సమయం లోగా పలానా సర్వీసులు అందిస్తామని మనం చెప్పాం:
- ఆ నిర్ణీత కాలంలోగా ఆ సర్వీసులు అందాలి:
- కచ్చితంగా అది జరుగుతుందా? లేదా? అన్నది నేను పర్యవేక్షిస్తాను:
- దరఖాస్తు చేసినా రాలేదన్న మాట రాకూడదు -ఆ బాధ్యత కలెక్టర్లది :

**తాగునీరు:**

- తాగునీటికి సమస్యలు రాకుండా చూసుకోవాలి:
- కలెక్టర్లు దృష్టి పెట్టాలి:
- నీళ్లకు ఇబ్బందులున్న మున్సిపాల్టీలపై వెంటనే దృష్టి పెట్టాలి:
- అనంతపురం, కడప, చిత్తూరు, ప్రకాశం జిల్లాల్లో మంచినీటి సమస్య ఉన్న ప్రాంతాలు ఎక్కువగా ఉన్నాయి, వీటిటిపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలి:
- ఎక్కడెక్కడ ఏమేం చర్యలున్నాయో తీసుకోవాలి:
- వీలైన చోట బోర్లు, లేదంటే.. ట్యాంకర్ల ద్వారా విస్తారంగా నీటిని అందించడం.. ఇలా ఏ చర్యలు కావాలో అవి తీసుకోండి:
- దీనిపై ప్రతిరోజూ సమీక్ష చేయాలి:

## ఉపాధి హామీ పనులు:

- ఉపాధి హామీలో పని దినాలను ఇంకా పెంచాలి
- కోవిడ్ –19 కారణంగా ఇప్పటివరకూ తక్కువగా ఉండొచ్చు
- పని దినాలను మరింతగా కల్పించాలి:
- వలస వెళ్లిన వారు తిరిగి వచ్చిన పరిస్థితుల నేపథ్యంలో పని దినాలను ఎక్కువగా కల్పించాలి:

## విలేజ్ క్లినిక్స్:

- విలేజ్ క్లినిక్స్ చాలా ముఖ్యం:
- కరోనా లాంటి విపత్తులను ఆరోగ్య రంగంలో మౌలిక సదుపాయాలను మెరుగుపరుచుకోవడం ద్వారానే మాత్రమే అడ్డుకోగలం:
- అలా చేసినప్పుడు 90 శాతం సమస్యలు తీరిపోతాయి:
- ఇందులో విలేజ్ క్లినిక్స్ కీలక పాత్ర పోషిస్తాయి:

## గ్రామాల రూపురేఖలు:

- ఒక గ్రామంలోకి మనం అడుగు పెట్టినప్పుడు నాలుగు అడుగులు ముందుకేస్తే నాడు–నేడు ద్వారా అభివృద్ధి చెందిన స్కూళ్లు, మరో నాలుగు అడుగులు వేస్తే నిరంతరం ఏఎన్ఎం ఉన్న విలేజ్ క్లినిక్స్, మరో నాలుగు అడుగులు వేస్తే రైతు భరోసా కేంద్రం, ఇంకో నాలుగు అడుగులు వేస్తే జనతా బజార్, మరో నాలుగు అడుగులు వేస్తే గ్రామ సచివాలయం.. ఇవన్నీ కూడా గ్రామం రూపురేఖలను మారుస్తాయి

- గ్రామాలపై మన సంతకం కనిపిస్తుంది:
- ఈ కార్యక్రమాలను కలెక్టర్లు తమవిగా భావించాలి:
- విలేజ్ క్లినిక్స్‌కు సంబంధించి సుమారు 5వేల పైచిలుకు వాటికి ఇంకా స్థలాలను గుర్తించాలి:
- అర్బన్ ప్రాంతాల్లో కూడా మ్యాపింగ్ చేయాల్సి ఉంది:
- ఎక్కడెక్కడ కావాలో గుర్తించాల్సి ఉంది:
- ఆర్బీకేల్లో కట్టాల్సిన 6982 నిర్మాణాలకు సంబంధించి ఇంకా 3 వేలకు సంబంధించి స్థలాలను గుర్తించాలి:
- ఇవన్నీ మార్చి 2021 నాటికి పూర్తి కావాలి:
- మౌలిక సదుపాయాల కల్పన చాలా ముఖ్యమైన కార్యక్రమం:

**నాడు–నేడు (పాఠశాలలు):**

- నాడు – నేడు కింద 15 వేలకు పైగా స్కూళ్లలో చేపట్టిన పనులు జులై ఆఖరుకల్లా పూర్తి కావాలి:
- విలేజ్ క్లినిక్స్, స్కూళ్లలో నాడు – నేడు, ఆర్బీకేలపై ప్రతిరోజూ కలెక్టర్లు రివ్యూ చేయాలి:

**ఎవరు మిగిలిపోయినా మళ్లీ అవకాశం:**

- పేదలందరికీ జులై 8న ఇళ్ల స్థలాల పట్టాలు ఇవ్వాలని నిర్ణయించుకున్నాం:
- 27 లక్షల ఇళ్ల స్థలాల పట్టాలు మనం ఇవ్వబోతున్నాం:
- ఎవరు మిగిలిపోయినా వారికీ మళ్లీ అవకాశం.

- మరో 15 రోజులు సమయం ఇచ్చి గ్రామ సచివాలయాల్లో లబ్ధిదారుల జాబితాలు పెట్టండి:
- గ్రామ, వార్డు సచివాలయాల్లో అ జాబితాలు పెట్టి.. అర్హతల వివరాలు కూడా పెట్టండి,
- అందులో పేరు లేకపోతే ఎవరికి దరఖాస్తు చేయాలో కూడా వివరాలు పెట్టండి:
- మే 6 నుంచి 21 వరకూ జాబితాల ప్రదర్శన,
- అ తర్వాత మరో 15 రోజులు వెరిఫికేషన్ మరియు తుది జాబితా ఖరారు కోసం:
- జూన్ 7లోగా తుది జాబితాను ప్రదర్శించండి:
- ఈ దరఖాస్తులకు సంబంధించి ఏమైనా కొత్తగా భూములు కొనుగోలు చేయాల్సి వస్తే చేద్దాం:
- ఎవరుకూడా తమకు అన్యాయం జరిగిందనే మాట అనకూడదు:
- అర్హత ఉండి కూడా ఇవ్వలేదనే మాట రాకూడదు
- ఈలోగా మిగిలిపోయిన పనులన్నింటినీ పూర్తి చేయాలి:
- ఇళ్ల స్థలాల పట్టాలకు సంబంధించి ఇంకా లబ్దిదారులు మిగిలిపోయారన్న విజ్ఞప్తులు నాకు వచ్చాయి:
- గ్రామాల్లోకి వెళ్లి నేను.. ఇంటి పట్టా ఎవరికైనా లేదా? అని అడిగితే లేదు అని ఎవ్వరూ అనకూడదు:
- నాకు ఓటు వేయని వారైనా పర్వాలేదు, వాళ్లకీ ఇంటి స్థలం పట్టాలు ఇవ్వాల్సిందే:
- అర్హత ఉన్న వారు ఎవ్వరూ కూడా ఇంటి స్థలం పట్టా లేదని చెప్పకూడదు:
- దేశంలోనే కాని, మరే రాష్ట్రంలో కాని, మన రాష్ట్రంలో కాని ఎప్పుడూ ఇలాంటి కార్యక్రమం జరగలేదు: